RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 201 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 13 జూన్ 2025

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం



- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా







**అక్షరవేదం/గాంధీనగర్, జూన్ 12:** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు

మిగతావి 2లో

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యో పన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. - టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబిం చాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా

మిగతావి 2లో



## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

### - వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత



**అక్షరవేదం/ఆదిలాబాద్,జూన్12:** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టన బెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగు పాట్లకు ఇద్దరు మహిళలు

మిగతావి 2లో




## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి..

- వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశం
- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బలోపేతానికి ఉన్నతస్థాయి కమిటీ



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** రాష్ట్రంలో సాధారణకంటే ఎకువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వరదలు, వానల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నష్టం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత మేరకు ప్రాణ, ఆస్తి, ఆర్థికనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, ఆరోగ్యశాఖ కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కమిటీ వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

### సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు



## విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

### - మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** గురుకులాల్లోని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని, నాణ్యమైన విద్య, ఆహారం అందించాలని సిబ్బందికి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ఆదేశించారు. గురువారం నుంచి విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బీసీ సంక్షేమశాఖ, గురుకుల సొసైటీ అధికారులు, సంక్షేమహాస్టళ్ల వార్డెన్లతో సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. సమస్యలు క్షేత్రస్థాయిలో పరిషారం కాకపోతే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి తేవాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజేపీ సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీలు తిరుపతి, మద్దిలేటి పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ– పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ– ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ– సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు–కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

(మొదటి పేజీ తరువాయి)

మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## విమాన ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నివాసాలపై విమానం కూలిపోయిన ఘటనలో ప్రయాణికులు, సామాన్యులు, వైద్య విద్యార్థులు మరణిం చడంపై ఒక ప్రకటనలో విచారం వ్యక్తంచేశారు.ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మృతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

### - సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:**తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## పీఎస్సీతో తొలగనున్న లీగల్ చిక్కులు

### - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** ఉద్యోగ నియామక ప్రక్రియలో న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్‌సీ) చాలా దోహదపడు తుందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గురువారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నల్సార్ యూనివర్సిటీలో 'ఉద్యోగ నియామకాల్లో న్యాయపరమైన చిక్కులు' అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్‌తో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.సదస్సు నిర్వహణలో టీజీపీఎస్సీ చొరవ చూపిందని అభినందించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియలో వివాదాలను తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్, డిజిటలైజేషన్‌ను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని తెలిపారు. సదస్సులో టీజీపీఎస్సీ చైర్మన్ వెంకటేశం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ–171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు–చేసినట్లు– తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు– ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ప్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ– చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు–న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు–న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్



రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధప్రదేశ్‌లో ఉన్న టీ–డీపీ ఎంపీలు వేల కోట్లు– నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు వేల కోట్లు–, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- 36 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.




## హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు: దిల్‌రాజు



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్12:** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు–చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు– ఇండస్ట్రీక్రీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

- తల్లిదండ్రుల కన్నీరు మున్నీరు

**అక్షరవేదం/మేడ్చెల్,జూన్ 12:**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు–చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు–ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు క్వారి గుంతలో శవాలుగా తేలడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కుటుంబ సభ్యులు.



## నిరుపేద పిల్లలకు క్రికెట్ బ్యాట్స్ పంపిణీ..


**అక్షరవేదం/గోదావరిఖని: జూన్12:** రామగుండం కార్పొరేషన్ పరిధి చంద్రబాబు నాయుడు కాలనీలోని స్లమ్ ఏరియాకు చెందిన నిరుపేద పిల్లలకు నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ బ్యాట్లు, బాల్స్ అందజేశారు. నీడ స్వచ్ఛంద సంస్థ పల్లెల రమేష్ గౌడ్ చేతుల మీదుగా యూనియన్ బ్యాంకు ఉద్యోగి ఉద్యోగరీత్య చెన్నైలో పనిచేస్తున్న స్థానికంగా ఉన్న అభిమానంతో తనకు కుమారుడు పుట్టిన సందర్భంగా చత్రపతి శివాజీ రమ్య దంపతులు నిరుపేద పిల్లల ముఖంలో తమ ఆనందం చూడాలని వారు ఆనంద పడేలా పిల్లలకి ఇష్టమైన క్రికెట్ బ్యాట్ బాల్స్ అందించడం జరిగిందన్నారు. నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, సత్యం గుర్రం తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ 13న రాక



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం 13,వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 9:30,గంటలకు పుటన్‌పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి చైర్మన్ గ్రామాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. తదనంతరం ఉదయం,11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని రైతులు,విత్తన సంస్థల ప్రతినిధులు,విత్తన ఆర్గనైజర్లు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్,కు వినతి పత్రాలను సమర్పించు కోవాల్సిందిగా,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.

## ఘోర విమాన ప్రమాదం దుర దృష్టకరం: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 12:** మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు సంతాపం,నేడు మధ్యాహ్నం గుజరాత్,లోని అహ్మదాబాద్,లో జరిగిన ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 242,మంది ప్రయాణికులతో బయలు దేరిన విమానం,ఎయిర్ పోర్ట్,కు సమీపంలో ఉన్న బిజె మేడికల్ కాలేజీపై పడింది.ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని,తో పాటు మెడికల్ విద్యార్థులు, మహిళలు,చిన్నారులు మరియు విదేశీయులు పెద్ద మొత్తంలో మృత్యువాత పడటం దురదృష్టకరం.మృతులకు నివాళులు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కారాదని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# నగర పాలక ఆధ్వర్యంలో కోతుల బెడదకు చెక్....



**అక్షర వేదం/పెద్దపెల్లి :జూన్12:** రామగుండం నగరంలో త్వరలో కోతుల బెడద తీరిపోనుంది. కోతుల సమస్యకు సంబందించి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, వాటిని బందించి సుదూరంగా ఉన్న అడవులలో వదిలియడానికి జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆమోదంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు, రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు.టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ బుధ , గురువారాల్లో రామగుండం రైల్వే స్టేషన్ తోపాటు పరిసరాలలో ఉన్న కోతులను పట్టి పంజరాలలో బంధించారు. పట్టిన కోతులను వాహనాలలో తరలించి దూరంగా ఉన్న అడవులలో వదిలి వేయనున్నారు. నగరంలో అన్ని చోట్ల కోతులను పట్టిస్తున్నామని రామగుండం నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తెలిపారు . ఇంకా ఎక్కడైనా కోతుల బెడద ఉంటే నగర పాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ : 960 3666 444 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# మీసేవ ప్రతినిధుల కోసం ఈ-కామర్స్‌పై వర్క్‌షాప్

- హైదరాబాద్‌లో నిర్వహించిన ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ప్రభుత్వం



**కరీంనగర్, జూన్ 12 (అక్షర వేదం) :** భారత దేశంలోని స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి, మీసేవ ప్రతినిధులకు ఈ-కామర్స్ ద్వారా స్థానిక వ్యాపారాలకు మార్కెట్ అవకాశాలను సులభతరం చేయడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చడం లక్ష్యంగా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్(ఐటీఈ,సీ) విభాగం, పరిశ్రమలు, వాణిజ్య విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఐఏఎస్, తెలంగాణ ప్రభుత్వ కమిషనర్, మీసేవ(ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ) రవికిరణ్ తిరుమల ఐఎఫ్ఎస్, ఫ్లిప్‌కార్ట్ సీనియర్ మేనేజర్ డాక్టర్ దీపు థామస్ జాయ్ సమక్షంలో ఈ వర్క్‌షాప్ జరిగింది.తెలంగాణ ఇంటిగ్రేటెడ్ సిటిజన్ సర్వీసెస్ పోర్టల్ అయిన మీసేవ, ప్రభుత్వం నుండి పౌరులకు(జి టూ సి), వ్యాపారం నుండి పౌరులకు(బి టూ సి) విస్తృత శ్రేణి సేవలను అందిస్తుంది. డిజిటల్ అవకాశాలు పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం మీసేవ ఆఫర్లలో ఈ-కామర్స్ సౌకర్యాన్ని చేర్చాలని భావిస్తోంది. ప్రతిపాదిత వర్క్‌షాప్ ఫ్లిప్‌కార్ట్ ప్లాట్‌ఫామ్‌లోకి వ్యాపారాలను ఆన్‌బోర్డింగ్ చేయడంలో వివిధ అంశాలను ప్రతినిధులకు పరిచయం చేస్తుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సజావుగా ఏకీకరణను నిర్ధారిస్తుంది.ఈ వర్క్‌షాప్‌లో 800 మందికి పైగా మీసేవ ప్రతినిధులు, ఎంఎస్ఎంఈలు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుండి రక్షించండి: మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్12:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్‌లో శానిటేషన్, కుక్కల బెడద, మంచినీటి సమస్యలతో డివిజన్ ప్రజలు సతమతమవుతున్నారని వెంటనే వీటిని పరిష్కరించాలని గురువారం మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్‌లో పాదాచారులు నడుచుకుంటూ వెళ్లాలంటే కుక్కల భయంతో పరిగెత్తవలసి వస్తుందని అలాగే కొన్ని రోజులుగా మంచినీరు సమయపాలన లేకుండా ఇస్తున్నారని అన్నారు. డివిజన్‌లో చాలామంది కూలీ పనులు చేసుకునే వారు సమయానికి పంపు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే ఎత్తుగా ఉండే ప్రదేశాలలోకి మంచినీరు ప్రెషర్ తో రావడంలేదని అన్నారు. శానిటేషన్ సరిగ్గా లేదని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సుమలత రాజు అన్నారు. ఈ సమస్యలపై వెంటనే రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ స్పందించి సంబంధిత అధికారులచే సమస్యలను పరిష్కరించాలని నగునూరి సుమలత రాజు డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే,గట్టు భీముడు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర వేదం/గట్టు/గద్వాల/జూన్ 12:** గద్వాల నియోజకవర్గంలోని జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బల్గేరా,గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే.గట్టు భీముడు,6వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి,రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,రమేష్ నాయుడు,జి. వేణుగోపాల,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ , నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు....

- జూన్ 13న పెద్దపల్లి జిల్లాలో 3 మంత్రుల పర్యటన...
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....

**అక్షర వేదం/పెద్దపెల్లి :జూన్ 12:** నేడు అనగా జూన్ 13న. పెద్దపల్లి జిల్లాలో జరగనున్న మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్, చందంపల్లి, రాంపల్లి లో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని, ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం చందంపల్లి లో (196), రాంపల్లి లో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని, అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని, ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఏసిపి కృష్ణ , ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యచరణ

- వందరోజుల ప్రణాళికపై అవగాహన కల్పిస్తున్న అధికారులు



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్12:** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని 26, 28, 33 డివిజన్లతో పాటు ఇతర డివిజన్లలో కూడా ప్రధాన మురుగునీటి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అలాగే అశోక్ నగర్ వాటర్ ట్యాంక్ ఏరియాలలో త్రాగు నీటి స్వచ్ఛత నిర్ధారించుకోవడానికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ, తడి చెత్త, పొడిచెత్త వేర్వేరుగా విభజించి ఇవ్వడం, రీ సైకిలింగ్, ప్లాస్టిక్ నిషేధం, కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివిధ డివిజన్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎఫ్ సి ఐ రోడ్డులో ఉన్న వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రదాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన బాండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పర్యవేక్షణలో వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్, డిఇ లు షాభాజ్, జమీల్, ఎఇ తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి, కిరణ్, మెప్మా సిఓ లు ఊర్మిళ, శమంత, జూనియర్ అసిస్టెంట్ సరిత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.



# ప్రజల కోసమే పోలీసులు..!

**• పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ • చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : ఏసీపీ రమేష్**




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్12:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి 13వ డివిజన్ విటల్ నగర్ లో రోహిణి ఫౌండేషన్ వారి సహకారంతో గురువారం పోలీసులు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరై మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ క్యాంపులో బిపి షుగర్, హెచ్ బి, ఓరల్ క్యాన్సర్, డెంటల్ సంబంధిత వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేశారు. పరీక్షలు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే పెద్దపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేశారు. ఏసిపి మాట్లాడుతూ.... ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రోహిణి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, డాక్టర్లు నిదిన్, అఖిల, ధనుంజయ్, అరుణ్, అఖిల, అసిస్టెంట్ శివ, విఠల్ నగర్ ప్రాంతవాసులు తదితరులు పాల్గోన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటపై అవగాహన: సిడిపిఓ వాణిశ్రీ



**అక్షర వేదం/జగిత్యాల జిల్లా బీర్పూర్ జూన్ 12:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ బీర్పూర్ మండలాలలో గల సారంగాపూర్,లచ్చక్క పేట, చిత్రవేని గూడెం,తాళ్ల ధర్మారము అంగన్వాడీ కేంద్రాలలో గురువారం సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్ గార్డెన్లో మొక్కలు విత్తనాలను నాటడం జరిగింది. అనంతరం సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్స్ పెంచాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్స్ బలోపేతం చేసేలా మూడు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలని అందర్నీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సిడిపిఓ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు స్కూల్ కు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను రూపుదిద్దడానికి కోసం ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలను టాయిలెట్స్ వాటర్ కరెంటు ప్రీస్కూల్ మెటీరియల్ యూనిఫామ్స్ కూడా సప్లై చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుల కమిటీ మెంబర్స్ , డ్వాక్రా మహిళలు, సూపర్వైజర్స్ శైలజ ,లత లు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణకు తరలిరండి.!

**- 14న హైదరాబాదులో జరిగే పుస్తక ఆవిష్కరణలో ప్రజలు, ఓబిసి లు అధిక సంఖ్యలో పాల్గోనాలని రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పిలుపు**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్12:** రామగుండం నియోజకవర్గ ముద్దుబిడ్డ ఆలయ ఫౌండేషన్ అధ్యక్షులు, జన అధికార సమితి నిర్వాహకులు వృత్తి రీత్యా మధ్యప్రదేశ్ లో ఐఏఎస్ గా రాణిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా సంక్షేమ ఆదర్శ పథకాలను అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఐఏఎస్ పరికిపండ్ల నరహరి, ప్రముఖ హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది పృధ్వీరాజ్ సింగ్ బీసీల పై జరుగుతున్న దాడులు, కులవృత్తులపై ఆర్థిక దోపిడీ రాజ్యాంగ న్యాయ విభాగాలపై బీసీలకు జరిగిన అన్యాయాలు తీర్పులపై పూర్తిస్థాయిలో చర్చను, ఇంగ్లీషులో అలాగే తెలుగులో ఓబీసీల పోరుబాట పుస్తకరచన రచించారని ఆలయ ఫౌండేషన్ బాధ్యులు అయిత శివ రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి తెలిపారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరులు సమావేశంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. మన ప్రాంత బిడ్డ దేశంలో ప్రత్యేక స్థానం సంపాదించుకొని ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలు భవిష్యత్తులో తీసుకోవాల్సిన పోరాట వివరాలను విశ్వదీకరిస్తూ తెలుగులో ఇంగ్లీషులో రచించిన బీసీ పోరుబాట పుస్తకాన్ని ఈనెల 14న హైదరాబాదులో ప్రముఖులచే ఆవిష్కరణ చేయనున్నారని అందుకు మన ప్రాంతం నుండి అధిక సంఖ్యలో ఓబిసి కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బు మల్లయ్య, కోడూరి రమేష్, మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**అక్షర వేదం/రాయికల్ జూన్ 12:** రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు శ్యామల, మంగ, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, కలువకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, సిద్ధి గంగారాజం, కొండూరి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు




# ఎంపి యుపియస్ పంగిడిపల్లి స్కూల్ యందు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ



**( కమలాపూర్ అక్షర వేదం ప్రతినిధి):** నేడు ఎంపియుపిఎస్ పంగిడిపల్లి నందు పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్ అధ్యక్షతన పిటిఎం నిర్వహించనైనది. ఈ సమావేశంలో మన పంగిడిపల్లి గ్రామంలోని విద్యార్థులు అందరిని మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం అందిస్తున్నటువంటి సకల సదుపాయాలను, వసతులను అన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, నోట్ బుక్స్ అదేవిధంగా రాగి జావ ఉచిత మధ్యాహ్న భోజనం లాంటి అవకాశాలని పొందుతూ ఎంతో అనుభవం గడించిన ఉపాధ్యాయులచే అందించబడే నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని సభాధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్ కోరారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న ఎ ఎ పి సి చైర్పర్సన్ రాధా, వివో మౌనిక మాజీ సర్పంచ్ సిందే చందర్, అంగన్వాడి టీచర్స్ ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్ తో పాటుగా పెన్నులు పెన్సిల్స్ రబ్బర్స్, శార్పనర్స్, అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కురిమిళ్ళ సారయ్య అలిగిరెడ్డి రాజేందర్ రెడ్డి, కుమ్మరి కవిత, కత్తి రజిని, వేశాల వెంకట రాజం, కందికొండ శంకర్, అంగన్వాడీ టీచర్స్ రజిత, చామంతి, స్వరూప, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు పాసు చార్జీల పెంపు నిర్ణయం తక్షణం విరమించుకోవాలి

**• జూన్ 13 నుంచి రాష్ట్ర వ్యాపితంగా నిరసన ప్రదర్శనలు**

**• ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**




**హైదరాబాద్, జూన్ 12 (అక్షర వేదం) :** పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మన రజ్యాంగంలో ఉన్న హక్కుల ప్రకారం విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం అందచేయాలన్నారు. నాణ్యమైన ఉచిత విద్య ఎలాగూ అందచేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల, కళాశాల, యూనివర్సిటలో విద్యార్థులు చదువు కోసం బస్సులో ప్రయాణిస్తే వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తే విద్యార్థులకే కాదు, రాష్ట్రానికి దేశ అభివృద్ధి కి ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాల, యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తే ముఖ్యంగా పేద విద్యార్థులకు ఉపశమనం కలుగుతుందన్నారు. నాణ్యమైన ఉచిత విద్య అంద చేయలేక పోతున్నారు. ఉచితం బస్సు ప్రయాణం ఎలాగూ ఇవ్వలేరని అన్నారు. కనీసం చార్జీలు పెంచకుండా, వారి మీద భారం పడకుండా చూడాలన్నారు. ప్రస్తుతం 20 శాతం నుండి 30 శాతం వరకు బస్సు చార్జీలు పెంచారని, ఆర్డినరీ బస్సు పాసు రూ.1150 నుండి రూ.1400 లకు, మెట్రో ఎక్స్ప్రెస్ రూ.1300 నుండి రూ.1600 లకు, మెట్రో డీలక్స్ రూ. 1450 నుండి రూ.1800 పెంచడం, అసలే పెరుగుతున్న నిత్యావసర ధరలతో సతమతం అయ్యే పేద మధ్య తరగతి వర్గాలపై ఈ చార్జీల పెంపు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లే అన్నారు. పెద్ద హీరోల సినిమా రిలీజ్ చేస్తే ప్రభుత్వం సినిమా వాళ్లకు పన్నులు మినహాయిస్తారు, కానీ కార్పొరేట్ కంపెనీలకు పన్నుల రాయితీలు ఇస్తారు, కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అప్పనంగా రాయిస్తారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చేసిన 6 వాగ్దానాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇతర వాగ్దానాలు ఏవి పూర్తిగా అమలు చేయలేక పోయిందన్నారు. ఇపుడు బస్సు చార్జీలను పెంచి, కాంగ్రెస్ ప్రభుత్వం, దొడ్డి దారిన మహిళల ఉచిత బస్సు బడ్జెట్ ను వసూలు చేసుకుంటున్నట్లు కనపడుతుందన్నారు. సామాన్యుల జేబులు కొట్టె బస్సు చార్జీలపెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలన్నారు. ఇదే విషయమై రేపు రాష్ట్రంలో పలు కేంద్రాలలో ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు నిరసన కార్యక్రమాలు చేపడుతారని తెలిపారు.

# ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

**• జిల్లా రవాణా శాఖ అధికారి.టి. వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేసిన పి.వై.ఎల్.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య, పి.హరీష్**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్,సర్టిఫికెట్,జారీ చేయొద్దని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం మే,నెల,లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సి ఉండగా,స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తి స్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని అన్నారు.కావున ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారిచేయవద్దని కోరుతూ ప్రగతిశీల,విద్యార్థి,యువజన సంఘం ఆధ్వర్యంలో,జిల్లా రవాణా శాఖ అధికారి,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ,ఫస్ట్ ఎయిడ్ కిట్స్,మిడిల్ రాడ్స్,విండోస్ దగ్గర సైడులకు జాలి లేకుండానే పాత బస్,లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి,తల్లి తండ్రులను అధికారులను,మభ్య పెడుతున్నారాని వారి,పైఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఫిట్ నెస్ లేని బస్సుల్లో సీట్ల పరిమితి మించి రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని వాపోయారు.చాలీ చాలని జీతాలు ఇస్తూ లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించి విద్యార్థులను ఎక్కించడానికి దింపడానికి క్లీనర్లను నియమించకుండా ప్రైవేట్ స్కూల్,ల బస్సులతో ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు పోయాయని ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యంపై వారి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్,లేని స్కూల్ బస్సులు నడుపుతూ విద్యార్థి తల్లి దండ్రుల దగ్గర నుండి కిలోమీటర్ల పేరుతో 30,వేల నుండి 50,వేల రూపాయల వరకు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యాశాఖ మరియు రవాణా శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్స్ బస్సులను సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం,పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శ

**- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

**అక్షర వేదం మల్దకల్/గద్వాల జూన్ 12:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పావనంపల్లి గ్రామానికి చెందిన తెలుగు పరుశరాముడు, విద్యుత్,షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ. మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు చరవాణిలో మాట్లాడి విద్యుత్ షాక్ మృతి చెందిన మృతుడి కుటుంబానికి ప్రభుత్వ బెనిఫిట్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు, డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్,పావనంపల్లి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# సి.బి.ఎస్.ఇ. సిలబస్‌పై సమీక్ష సమావేశం....



**అక్షర వేదం/8ఇన్ కాలనీ:** ఆర్ జి –2, సెక్టార్ –3 సింగరేణి హై స్కూల్ లో ఈ సంవత్సరం సి.బి.ఎస్.ఇ. సిలబస్ ను ప్రవేశ పెట్టుతున్నందున దీనిని సమీక్షించడానికి జి.ఎం. ఎడ్యుకేషన్ శ్రీనివాసులు, ఏరియా జి.ఎం. వెంకటయ్య ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు ఆర్ జి –2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, స్కూల్ కరస్పాండెంట్ డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్ సమావేశం నిర్వహించారు. దీనిపై ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ వైవి రావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జరగనున్న సి.బి.ఎస్.ఇ. సిలబస్ ఎడ్యుకేషన్ను పారదర్శకతగా నిర్వహించాలని, ఎటువంటి పైరవీలకు తావివ్వకుండా మెరిట్ ప్రకారమే సీట్లు ఇవ్వాలని జి.ఎం ఎడ్యుకేషన్ ని కోరడమైనది, అలాగే చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు కొంత శాతం సీట్లు కేటాయించాలని,అలాగే మొన్న ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాసిన పిల్లల ఫలితాలను వెంటనే విడుదల చేసి మెరిట్ ప్రకారము సీట్లు కేటాయించి, త్వరగా క్లాసెస్ నడిపించగలరని యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నా రావు, సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు, ఏ.ఎస్. ఓ. సంతోష్ కుమార్ ,డిజిఎం సివిల్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే

**అక్షర వేదం/ వనపర్తి:**వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేసి ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిసొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ కు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇల్లు లేక ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకుంటే వాళ్ల పార్టీ నాయకులకే ఇచ్చుకున్నారు తప్ప మాకు ఇల్లు ఇవ్వలేదు అని లబ్ధిదారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.





## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి.మహేష్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి.

**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అహ్మదాబాద్ గుజరాత్,లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై,యూత్ కాంగ్రెస్ అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల అధ్యక్షులు బి.మహేష్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం 242 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఎయిర్పోర్ట్ కు,సమీపంలో ఉన్న, బిజె మెడికల్ కాలేజ్,పై పడడం దురదృష్టకరం అని అన్నారు.ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి,విజయ్ రూపానితో పాటు,మెడికల్ విద్యార్థులు,మహిళలు చిన్నారులు, విదేశీయులు ,పెద్ద మొత్తంలో మృత్యువాత పడడం చాలా దురదృష్టకరం అని వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. జన వాసాలపై కుప్ప కూలిన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు స్థానికులు,చిన్నారులు,మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## గ్రామ దేవతలకు సమర్పించిన బోనాలు



**అక్షర వేదం/రాయికల్ జూన్ 12:** రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల నడుమ ఘనంగా గ్రామ దేవతలు పోచమ్మ అమ్మవార్ల ప్రతిమను ఆలకరించిన ఇంటి నుండీ బోనాల పండగ నిర్వహించడం జరిగింది పలు కుల సంఘాల పెద్ద మనుషులు మహిళలు కుల సంఘాల పెద్ద మనుషులు రాజేందర్. తిరుపతి. తిరుపతి. అజయ్.గంగారాం.గంగాధర్. శ్రీనివాస్. శెంకర్ గ్రామప్రజలు. మహిపాల్. శ్రీనివాస్ సత్యం సురేష్. గంగాధర్. మహేష్.అంజిత్ రాజు చెంద్రయ్య మహిళలు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



**బచ్చన్నపేట జూన్12(అక్షరవేదం):-** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, అన్నారు గురువారం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంని సాల్వాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో బాగం గా సాల్వాపూర్ గ్రామానికి చెందిన వరిమడ్ల చంద్రయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావటంతో వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు.ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలతో మరియు శంకుస్థాపన లతో పట్టణాల్లో, గ్రామాల్లో పండుగ వాతావరణం. ఉందన్నారు అనంతరం గ్రామం లో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ గ్రామ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్ గౌడ్, గుర్రపు బాలరాజు,ఎల్లయ్య,నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతితో ఆర్.బీ అధికారులు నిర్మిస్తున్న రోడ్డును ధ్వంసం చేసి మట్టిని తరలింపూ

**● కేసులో నిందితుడికి 6,నెలల జైలు శిక్షా,2000,రూపాయల జరిమానా**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** ప్రభుత్వ అనుమతి,తో,ఆర్.బి. అధికారులు నిర్మిస్తున్న రోడ్డు,ను ధ్వంసం చేసి మట్టిని జెసిబి.ట్రాక్టర్,ల ద్వారా తరలించిన కేసులో నిందితుడికి, ఆరు,నెలల జైలు శిక్షా,2000 రూపాయల జరిమానా విధిస్తూ,ఏ.డీ.జే.కోర్టు,జడ్జి మహబూబ్ నగర్,నేడు తీర్పును వెల్లడించారు. కేసు యొక్క,వివరాలు ఇలా.తేది 05.01.2018 నాడు సంగేశ్వర్ లక్ష్మణ్ కుమార్ ఎ.ఈ.ఆర్.బి డిపార్ట్మెంట్,గద్వాల్ వారు,గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్,కు వచ్చి ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతపూర్ స్టేజి నుండి ఇటిక్యాల మండలం,కు రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించగా రోడ్డు వేసే మార్గంలో అనంతపూర్ గ్రామానికి చెందిన ఎన్.విష్ణు వర్ధన్ రెడ్డి పొలంలో వెళ్తుందనీ అతని పొలం గుండా రోడ్డు వేయగా అతను జెసిబి మరియు ట్రాక్టర్ ల,సహాయంతో వారు వేసిన మట్టి రోడ్డు,ను 1/0 నుండి 1/4 వరకు అక్రమంగా ధ్వంసం చేశాడని,అట్టి ట్రాక్టర్,లను ఆపే ప్రయత్నం చేసిన అలాగే మట్టిని తీసుకుపోతున్నారు,అనీ కావున ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు,జెసిబి ఆపరేటర్,ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్,లపై తగు చర్య తీసుకోవాలని పిర్యాదు ఇవ్వగా గద్వాల్ రూరల్ పోలీస్ లు ఎ1- ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి,తండ్రీ గంగి రెడ్డి,వయస్సు 52 సం,లు,కులం కాపు,వృత్తి,వ్యవసాయం గ్రామం అనంతపురం,ఎ2,డ్యాగ నరేష్ కుమార్ జెసిబి ఆపరేటర్,గ్రామం అనంతపూర్ ఏ,3- జి.బజారన్న ట్రాక్టర్ డ్రైవర్, గ్రామం అనంతపూర్ ఏ,4 డొంగుల నరేష్,ట్రాక్టర్ డ్రైవర్, గ్రామం బస్సల్ చెరువు,వీరిపై,క్రైం నెంబర్ 03/2028,యూ.ఎస్ 431,ఐపిసి,3 పి.డి.పి.పి %శ్రీ%.ఏ.సి.టి గా,కేసు నమోదు చేసుకొని అనంతరము విచారణ చేపట్టిన అప్పటి ఎస్సై అంజద్ ఆలీ రోడ్డు ను ధ్వంసం చేసినట్లు తేలడంతో నిందితులను,అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్,కు పంపించడం జరిగింది.తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాను సారం డి.ఎస్పి. వై.మోగిలయ్య,సూచనలతో మహబూబ్ నగర కోర్టులో కేసు ట్రయల్ సమయంలో గద్వాల్,సి.ఐ టి.శ్రీను,గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్,కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది.ఆరోజు నుండి నేటి వరకు ఏ.డి.జె.మహబూబ్ నగర్ కోర్టు,లో కేసు విచారణ జరిగింది.నేడు 1%ర్% ఏ.డీ.జె మహబూబ్ నగర్ కోర్టు,జడ్జి కళ్యాణ్ చక్రవర్తి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థుడి,పై నేరం రుజువైనందున నిందితుడు నిందితులు.ఏ,1ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి,తండ్రి గంగి రెడ్డి వయస్సు 52 సం,లు కులం కాపు వృత్తి వ్యవసాయం,గ్రామం అనంతపురం కు 431,ఐపీసీ,3 పి.డి.పి.పీ.యాక్ట్ క్రింద 6,నెలల జైలు శిక్ష మరియు 2000 రూపాయాల జరిమాన,విధిస్తూ తీర్పు వెల్లడించారు.నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి,కోర్టు లైజనింగ్ ఏ.ఎస్సై నర్సింహులు సహకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.కేసు ఇన్వెస్టిగేషన్ అధికారి అప్పటి గద్వాల్ రూరల్ ఎస్సై అంజద్ ఆలీ,ప్రస్తుత,ఎస్సై శ్రీకాంత్,లను మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి,కోర్టు లైజనింగ్ ఏ.ఎస్సై కె.నర్సింహులు,లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## గట్టు మండల కేంద్రానికి పేరు తెచ్చిన ధీరుడు మాజీ ఎమ్మెల్యే,గట్టు భీముడు

**● ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,సరితమ్మ**



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 12:** జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత,బడుగు,బలహీన వర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు,అని కొనియాడారు. గురువారం భీముడు,వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా భీముడు సమాధి,దగ్గర కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ,గట్టు భీముడి విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళి అర్పించారు ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ఈ గద్వాల్,లో రచ్చ కట్టమీద కూసోవాలంటే పెత్తందార్లకు బయపడి పారిపోయే కాలంలో ఏకంగా అసెంబ్లీలో కూసోని గుండె ధైర్యం నూరి పోసిన మహానుభావుడు గద్వాల మాజీ ఎమ్మెల్యే,గట్టు భీముడి,ని ఆదర్శంగా తీసుకొని అని వర్గాల ప్రజలు ఐక్యతను చాటి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప,మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హన్మంతు నాయుడు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్,పాతపాలెం ఆనంద్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## జిల్లా మండల స్థాయిలో సంకల్ప సభలు ఏర్పాటు చేయాలి

**● గత 60 ఏళ్లుగా,జరగని అభివృద్ధి పనులను,చేసి చూపిన ఘనత,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 12:** దేశంలో గత 60,ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు,ఈ,11,ఏళ్లలో చేసి చూపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ,ది అని కొనియాడారు జిల్లాలోని మండలాల లో,మండల స్థాయి సంకల్ప సభలు ఏర్పాటు చేయాలి.బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు.నేడు అయిజ పట్టణ కేంద్రంలోని బిజెపి,పట్టణ కార్యాలయంలో,ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల,14,15 ,16,17తేదీల,లో మండలాల,లో సంకల్ప సభ కార్యక్రమాలు ఏర్పాటు చేసి 11,ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన కార్యక్రమాలు వివరించాలని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పేర్కొన్నారు.అలాగే ఈ,నెల,20,21 తేదీలలో జిల్లా కేంద్రాలలో మరియు మండల కేంద్రాలలో యోగ శిక్షణ సన్నాహాక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,మండలాలలో యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామలు,పట్టణాలలో పంచాయతి పరిధిలలో రచ్చబండలు నిర్వహించాలని జిల్లా కేంద్రాలు నియోజకవర్గ స్థాయిలో మోదీ,11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించాలని మై,గవర్న్మెంట్ ఆప్,లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి చేయించాలి,అని కోరారు.నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం,అన్ని రంగాల్లో అభివృద్ధి విశేషంగా,వృద్ధి చెందిందని,బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ఆర్థిక, సామాజిక,సాంకేతిక విభాగాలు రెట్టింపు స్థాయిలో దూసుకెళ్తూ,దేశ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని,వీటికి సంబంధించిన పథకాల గురించి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తెలిజేయాలని మండల నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,ఈ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,మండల అధ్యక్షుడు గోపాల క్రిష్ణ,ప్రదీప్,లక్ష్మన్ గౌడ్,లక్ష్మన్ చారి,తదితరులు ఉన్నారు.

## భరోసా,షిటీం సఖి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** షీ.టీం.సిబ్బంది విధులను అందిస్తున్న సేవలను పరిశీలించిన జిల్లా,ఎస్పీ. టి.శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లా కేంద్రం,లోని రెవెన్యూ కాలనీలో ఉన్న భరోసా,షి.టీం మరియు సఖి కేంద్రాలను జిల్లా ఎస్పీ.టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల నిర్వహణ,సిబ్బంది విధులను పరిశీలించారు.అందులో బాగంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కాన్ఫరెన్స్ హాల్,డైనింగ్ హాల్,మెడికల్ రూమ్,సపోర్ట్ పర్సన్, స్టేట్మెంట్ రికార్డు,కౌన్సిలింగ్ రూమ్ లను పరిశీలించి భరోసా సిబ్బంది యొక్క పనితీరు మరియు రోజు వారి కేసుల గురించి తెలుసుకోవడం జరిగింది.లైంగిక వేధింపులకు గురై భరోసా కేంద్రానికి వచ్చే బాధితుల,కు ఒకే గొడుగు కింద అన్ని సేవలు నిర్ణిత సమయంలో అందించాలని వారికి తగిన సహాయం కూడా సకాలంలో అందేలా చూడాలని తెలియజేస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.షి.టీం.కేంద్రాన్ని సందర్శించి రిసెప్షన్,కౌన్సిలింగ్ మరియు రైటర్ రూమ్,లను, రికార్డ్స్,ను పరిశీలించారు.నేటి నుండి విద్యా సంస్థలు ప్రారంభము అవుతునందున రోజు ఒక చోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,గుర్తించిన హాట్ స్పాట్స్,లలో పకడ్బందిగా నిఘా ఉంచాలని ఆదేశించారు.భరోసా,షి టీం.కేంద్రాల నిర్వహణ పై,ఎస్పీ సిబ్బందిని అభినందించారు.అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి సెంటర్ ఫంక్షనింగ్,ను,సిబ్బంది విధులను పరిశీలించారు.అక్కడ బాధిత మహిళలకు అందిస్తున వసతి,భోజనం ఏర్పాట్లు,అందుతున్న కౌన్సిలింగ్, వస్తున్న కేసులు మొదలగు అంశాల గురించి ఇంచార్జి అధికారి శోభా ఎస్పీ,కి వివరించారు.ఎస్పీ తో,పాటు గద్వాల,సి.ఐ.టంగుటూరి శ్రీను,గద్వాల రూరల్ ఎస్సై.శ్రీకాంత్ భరోసా షి.టీం.డబ్ల్యూ.ఎస్.ఐ,స్వాతి కో,ఆర్డినేటర్ శివాని,సఖి కేంద్రం ఇంచార్జి శోభా,భరోసా,సఖి,షి.టీం.సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేరో నెట్వర్క్,ఆధ్వర్యంలో బూట్ క్యాంపును విజయవంతం చేద్దాం



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 12:** జోగులాంబ గద్వాల్ స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసుల కోసం,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూట్ క్యాంప్,జూన్ 15,06,2025 ఆదివారం,న వనపర్తి,లోని జయశంకర్ అకాడమీ,జంగిడిపురం దగ్గర జరుగుతోంది. ఈ,క్యాంప్ లో,అక్షరం,విద్య ఆరోగ్యం మరియు ఆర్థిక సాధికారత వంటి కీలక అంశాలపై చర్చించబడుతుంది.ఇది సమాజ సాధికారత దిశగా ఒక గొప్ప అడుగు,అవుతుంది.ముఖ్య అతిథి,గా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ రిటైర్డ్,వి.ఆర్.ఎస్ అనంతరం స్వేరో,ఉద్యమ మార్గదర్శకులు,మీ అందరి ఉత్సాహ పూరిత పాల్గొనలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.తేదీ,జూన్ 15,06,2025 ఆదివారం సమయం ఉదయం 10:00,గంటల,కు స్థలం,జయశంకర్ అకాడమీ జంగిడిపురం వనపర్తి 509103 దయచేసి ప్రతి ఒక్క స్వేరో,మరియు ఇతర సామాజిక ఉద్యమ నాయకులు అందరూ కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం స్వేరో,ను ముందుకు తీసుకెళ్లి దిశగా ఈ బూట్ క్యాంప్ ను,డాక్టర్.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా,వచ్చి ప్రత్యేక అక్షరం,ఆరోగ్యం,మరియు ఆర్థికం మరియు ఆత్మగౌరవం,మరియు తదితర అంశాల గురించి ఈ బూత్ క్యాంపులో చర్చించడం జరుగుతుంది.కాబట్టి అందరు కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నామని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్ అన్నారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో జరగబోయే సమావేశానికి రైతులు హాజరు కావాలి

**● రైతులతో ఒప్పందాలు చేసుకొని పెరిగిన,పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాలి**

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 12:** జీ.ఓ.టి.ఫలితాల్లో,అవకతకాలను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలి. అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకోవాలి.జీ.వో.టీ.ఫలితాలు వచ్చిన రెండు నెలల లోపే పేమెంట్ ఇవ్వాలి.సీడ్ కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా మోసపోయిన రైతులందరూ సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చిన.ఎన్.హెచ్.పి.ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.గద్వాల జిల్లా కేంద్రంలోని రేపు జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ఆధ్వర్యంలో జరగబోయే సీడ్,పత్తి రైతుల సమావేశంలో,కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా మోసానికి గురై నష్టపోయిన విత్తన పత్తి రైతులు అందరూ,సమావేశంలో పాల్గొనాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన పత్తిని,సాగు చేస్తూ ఆర్గనైజర్లు,మరి కంపెనీ,చేతిలో మోసపోయి నష్టపోయిన విత్తన పత్తి రైతుల సమస్యలపై,జిల్లా కలెక్టర్,కి గత కొద్ది రోజుల క్రితం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీడ్ పత్తి రైతులతో కలిసి వినతి పత్రం అందజేసి,సీడ్ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరగా,కంపెనీలు మరియు ఆర్గనైజర్ల,రైతులతో కలిసి సమావేశం నిర్వహిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిడి,పత్తి రైతుల తరఫున కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై,గత దశబ్దాల నుండి రైతుల పక్షాన పోరాటం చేస్తున్నామని తెలిపారు. రైతులతో ఒప్పందాలు చేసుకొని పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా రేట్లు పెంచాలని,జీ.ఓ.టి.ఫలితాల్లో అవకతకాలను నిరోధించి,దూదిని రైతుల ఎదురుగా తూకం వేయాలని,మార్కెట్ రేట్ల ప్రకారం రైతులకు రేటు ఇవ్వాలని,విత్తన పత్తి పంటకు ఇచ్చిన అడ్వాన్స్ పై వడ్డీలు వసూలు చేయకూడదన్నారు.అక్రమంగా రైతుల భూములను దౌర్జన్యంగా గుంజుకోవడం మానుకొని,జీవోటీ ఫలితాలు వచ్చిన రెండు నెలల లోపే రైతులకు పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కావున రేపు జరగబోయే ఈ సమావేశానికి ఆర్గనైజర్ల ద్వారా మోసపోయి నష్టానికి గురైన విత్తనపత్తి,రైతులు అందరూ రేపు జరగబోయే సమావేశానికి రైతులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మీసాల కిష్టన్న,దొడ్డన్న,గోపాల్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ రాక

- రాజోలి మండల12,గ్రామాల రైతులకు నమస్కారం
- 13నా గద్వాల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రైతుల సమావేశం



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 12:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,వస్తున్న సందర్భంగా,రాజోలి మండలం పెద్ద ధన్వాడ మరియు 12 గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలి.ఇతనాల్ ఫ్యాక్టరీ,ని రద్దు చేయాలి.రైతుల,పై పెట్టిన కేసులను ఏత్తివేయాలి.రిమాండ్,కు తరలించినటువంటి రైతులను తక్షణమే విడుదల చేయాలి.అనే డిమాండ్లతో కమిషన్ చైర్మన్,కి వినతి పత్రంను సమర్పించుట గురించి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.ఈ ప్రాంతంకు కార్పొరేట్ శక్తులు వచ్చి రైతుల భూములను,లాక్కొని ఈతనల్ రక్కసిని పచ్చని పొలాల,మధ్య మరియు మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడడం దుర్మార్గం.అదే విధంగా భవిష్యత్తులో అక్కడ 30 మంది దళితులకు ముడు ఎకరాల భూ,పంపిణీ చేసిన 150,ఎకరాల భూమి,ని ఈ కార్పోరేట్ శక్తులు ఈ కాంగ్రెస్ నాయకుల అండతో లాక్కునే ప్రయత్నం చేశారు.దానిపైన కూడా కమిషన్ చైర్మన్,కి విన్నవిస్తాం.ఈ ఇత్తనాలు ఫ్యాక్టరీ వలన తినే ఆహారం పీల్చే గాలి అన్ని కలిసితమై మా ప్రాణాలతో చెలగాటం ఆడుతూ భవిష్యత్తులో కూడా పుట్టేపోయే పిల్లల,కు వ్యాధులు వచ్చే ప్రమాదం,తీవ్రంగా ఉన్నది.అదే విధంగా పది కిలోమీటర్ల వరకు కూడా దుర్గంధం వాసనా వస్తుంది.కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఈతనల్ ఫ్యాక్టరీ,ని పెట్టడానికి వీల్లేదు అని రైతులు స్వచ్ఛందంగా ఆరు నెలల నుంచి నిరసన కార్యక్రమాలు ధర్నాలు చేస్తూనే ఉన్నారు.అయినా ఈ ప్రభుత్వం పట్టించు కోకపోవడం సిగ్గుచేటు అని డిమాండ్ చేశారు.కావున రైతులందరూ కూడా పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంకు తరలివచ్చి శాంతి యుతంగా కమిషన్ చైర్మన్,కి వినతి పత్రాన్ని ఇవ్వవలసిందిగా కోరారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం: వైద్యాధికారి,డాక్టర్.ఎస్.కె సిద్ధప్ప





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్యాధికారి, డాక్టర్ ఎస్.కే.సిద్ధప్ప, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్య సిబ్బందికి,వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై,గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతి గర్భిణీ స్త్రీని కచ్చితంగా మొదటి త్రైమాసికం,లోని రిజిస్ట్రేషన్ చేసి సేవలందించాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని మోటివేషన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేటట్లు చూడాలని,అదే విధంగా హై,రిస్క్,గర్భిణీ స్త్రీలకు, క్రమం తప్పకుండా,ఐరన్ కాల్షియం బి,కాంప్లెక్స్,మందులు ఇచ్చి అన్ని రకాల వైద్య సేవలందించాలని ఆదేశించారు.వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రతి రోజు విధిగా విధులకు హాజరు కావాలని,అన్ని రకాల వైద్య సేవలు ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై,డే చేసి అనుమానిత డెంగు, మలేరియా, వైరల్ ఫీవర్ నమోదు చేసుకొని జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేయాలని సూచించారు.ఇంటింటి సర్వేలు చేసినప్పుడు అనుమానిత క్షయ వ్యాధి గ్రస్తులను,గుర్తించి టీబీ యూనిట్ కి రేఫర్ చేయాలని చూపించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజు,డాక్టర్.ప్రసూనా రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది,కే.మధుసూదన్ రెడ్డి టీ.వరలక్ష్మి నరేంద్రబాబు రామాంజనేయులు తిరుమలేష్ రెడ్డి,మరియు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమానం కుప్ప కూలడం,దురదృష్టకరం

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వడ్డేపల్లి శ్రీనివాసులు దిగ్భ్రాంతి.



**అక్షర వేదం/వడ్డేపల్లి/అలంపూర్ జూన్ 12:** గుజరాత్ విమాన ప్రమాదంపై అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏ171 విమానం టేకాఫ్ సమయంలో కుప్పకూలడం అత్యంత దురదృష్టకరమన్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులు, ప్రయాణిస్తున్నట్టు చెబుతున్నారని,అదే విధంగా మెడికల్ కళాశాలపై ఈ విమానం పడడంతో చాలా బాధాకరమని అన్నారు.వారంతా సురక్షితంగా ఉండాలని,ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కోరారు.బాధితులకు అవసరమైన తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరారు ప్రపంచంలోనే ఇదొక దురదృష్టకరమైన విమాన ఘటనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,అదే విధంగా ఎయిర్ ఇండియా సంస్థ వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గుజరాత్ మాజీ,సీఎం.విజయ రూపాని కూడా ఈ ప్రమాదంలో మరణించడం బాధాకరమని వడ్డేపల్లి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పెండింగ్ కేసుల,సత్వర పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ఎన్.ప్రేమలత



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లా పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 14,న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,ఎన్.ప్రేమలత కోరారు. శుక్రవారం తన ఛాంబర్,లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్,తో కలిసి జాతీయ,లోక్ అదాలత్,పై విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించ బడతాయన్నారు.ఈ నెల 14న, గద్వాల్,లోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాజీ పద్ధతిలో క్రిమినల్ కేసులు,అన్ని రకాల సివిల్ కేసులు జాతీయ,లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని,డబ్బును,ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే,చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించ బడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కోర్టులలో క్రిమినల్, సివిల్,చిన్న,చిన్న,కుటుంబ కలహాలు,సరిహద్దు వివాదాలు, వివాహ కుటుంబ తగాదాలు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు.రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.గతంలో 6,900 కేసులు పరిష్కరించి మన జిల్లా రాష్ట్రంలో10వ స్థానంలో నిలిచిందని తెలిపారు.లోక్ అదాలత్ ప్రతి రోజూ అందు బాటులో ఉంటుందని,ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంప్రదించవచ్చని, అథారిటీ వారు ఉచిత న్యాయవాదిని అందించి,పూర్తిగా ఉచితంగా సమస్య పరిష్కారానికి తగిన న్యాయ సహాయం కల్పిస్తారని తెలిపారు.జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.


# ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన జాతీయ సెమినార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి




**అక్షర వేదం/ వనపర్తి:** జాతీయ, అంతర్జాతీయ చరిత్రను స్థూలంగా అర్థం చేసుకోవటంలో ప్రాంతీయ చరిత్ర పట్ల అవగాహన అత్యంత ముఖ్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం ఏర్పాటు చేసిన మ్యాపింగ్ రీజినల్ హిస్టరీస్, పవర్, ఐడెంటిటీ, కల్చర్ అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సును ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరంతో కలిసి ఆయన ప్రారంభించారు.సామాజిక శాస్త్రాల్లో బోధన, పరిశోధనల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఓ గుర్తింపు ఉందని.. ప్రస్తుత విద్యార్థులు, పరిశోధకులు అదే ఒరవడిని కొనసాగించాలని చిన్నారెడ్డి ఆకాంక్షించారు. విద్య, పరిశోధనల్లో అవసరమైన సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రానికి, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చరిత్రలో ప్రత్యేకమైన స్థానం ఉందని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం గారు అన్నారు. ఈ ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వైవిధ్యాన్ని వెలికితీసేందుకు మరిన్ని పరిశోదనలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థులు చరిత్ర చదవటానికే పరిమితం కాకుండా.. చరిత్ర సృష్టించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ నిర్వాహకులు, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య గారు సదస్సు ఇతి వృత్తాన్ని పరిచయం చేశారు. చరిత్ర విభాగా పూర్వాచార్యులు అడపసత్యనారాయణ చరిత్ర పరిశోధనల ప్రాధాన్యాన్ని వివరించారు. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల విభాగం సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ విభాగాధిపతి కెప్టెన్ డాక్టర్ లింగాల పాండురంగారెడ్డి ప్రాంతీయ చరిత్రల పరిశోధనలపై కీలక ఉపన్యాసం చేశారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పరిశోధకులు.. ప్రపంచీకరణ, సాంస్కృతిక చరిత్ర, శాస్త్ర సాంకేతికత, గిరిజన చరిత్ర లాంటి భిన్న అంశాలపై వందకు పైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, డాక్టర్ కొండా నాగేశ్వర్ రావు, డాక్టర్ అరుణ పూర్వ అధ్యాపకులు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ టీవీ ఆపరేటర్లకు తీరని అన్యాయం

- పోల్ టాక్స్ నూతన విధానాన్ని రద్దు చేయాలి: జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా




**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 12:** నూతనంగా అమలుపరుస్తున్న పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట మంచిర్యాల జిల్లా కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు గుడా రాం రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ నూతన పోల్స్ టాక్స్ విధానంతో కేబుల్ ఆపరేటర్లకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో కేబుల్ ఆపరేటర్లు అప్పుల పాలు అవుతూ జీవనం కొనసాగిస్తున్నారని,నూతన పాలసీల ద్వారా వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. ఆపరేటర్లు పనిచేసే దినసరి కార్మికులకే జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కేబుల్ ఆపరేటర్లకు పోల్ టాక్స్ కొత్త విధానాలు అమలుపరచడం చాలా బాధాకరం అన్నారు. కేబుల్ వైర్ సవరణ కొరకు సమయం ఇవ్వాలని, కేబుల్ ఆపరేటర్లకు క్యాటగిరి 1 క్రింద గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేబుల్ ఆపరేటర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించి కేబుల్ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, ప్రతి ఆపరేటర్ కు బ్యాంకు లోన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గూడ రాంరెడ్డి, సత్యం, అరిగల రవీందర్, శ్రీనివాస్,కూన భాస్కర్, శ్రీకాంత్, రమేష్, సత్యం, రవి, వెంకన్న, శేఖరు కృష్ణమూర్తి, శ్రీనివాసు, పర్వతాలు, ఆవిడపు ఓదెలు, మంతెన సతీష్ , అన్ని మండలాల కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.





# బిజెపి రాయికల్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షర వేదం/రాయికల్ జూన్ 12:** జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశానుసారము గురువారము రాయికల్ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా బన్న సంజీవ్,కునారపు భూమేష్, ఉపాధ్యక్షులుగా తోపారపు ఆశన్న, అల్లే నర్సయ్య, ఎల్లా గౌడ్, కడార్ల శ్రీను 46 మందితో నూతన కార్యవర్గాన్ని విస్తరింపజేశారు. పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోడీ ఆశయ సాధనకు,బిజెపి పార్టీ అభివృద్ధికి నూతన కమిటీ సహకారంతో కృషి చేస్తామని, అందరినీ కలుపుకొని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తామని అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుకు, ఎంపీ ధర్మపురి అరవింద్ కు,మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణకు, పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డికి, మాజీ పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురికి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక శాఖ మంత్రిగా ఐటీఐ సెక్టార్‌పై తొలి సమావేశం





**అక్షర వేదం/మందమర్రి జూన్ 12:** నెను మంత్రిగా పదవి చెప్పట్టిన తరువాత మొట్ట మొదటి సరిగా ఇక్కడికి వచ్చాను.. మా నాన్న కూడా కార్మిక శాఖ మంత్రి గా పని చేసిన సమయం లో ఐటీఐ సెక్టార్ మీద దృష్టి పెట్టారు.నాకు ఈ అవకాశం రావడం సంతోషంగా ఉంది.మన దగ్గర 65 ఐ టీ ఐ ఇన్స్టిట్యూట్స్ ఉన్నాయి.ఐ టీ ఐ నూతన టెక్నాలజీతో అప్గ్రేడ్ చేయాలి. తెలంగాణా లో ఉన్న ఐటిఐ ఇన్స్టిట్యూట్స్ అన్నీ కూడా దేశంలోనే నెంబర్ వన్ కావాలి.నేను కూడా తెలంగాణా ఏపీ కి ఇండస్ట్రీస్ కి ప్రెసిడెంట్ గా ఉన్నాను. విద్యార్థుల కి స్కిల్ డెవలప్మెంట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు ముందు ఉంటారు.ఎక్కువ అడ్మిషన్స్ అయ్యేలాగా ప్రిన్సిపాల్స్ ద్రుష్టి పెట్టాలి.ఫాకల్టీ ని పెంచేలా చెర్యలు తీసుకోండి.విద్యార్థులకు మంచి స్కిల్స్ నేర్పించేలా, వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చేలాగా ఆ స్కిల్స్ ఉండాలి.మందమర్రి లాంటి ఐ టీ ఐ ఇన్స్టిట్యూట్ లో సరైన సౌకర్యాలు లేవు అని తెలిసింది.అన్ని సౌకర్యాలు అందే విధంగా చెర్యలు తీసుకుంటాను.నేను మీకు అందుబాటులో ఉంటాను. నేను అన్ని ఐ టీ ఐ ఇన్స్టిట్యూట్స్ ని విజిట్ చేస్తాను. సెంట్రల్ నుంచి ఫండ్స్ వచ్చే విధంగా కృషి చేస్తాను.మరింత స్కిల్ డెవలప్మెంట్ చేసేందుకు 4000 కోట్లు బడ్జెట్ కావాల్సి ఉంది. ముఖ్య మంత్రితో మాట్లాడి నిధులు తెచ్చే విధంగా ప్రయత్నిస్తాను.

# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

- మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం

**అక్షర వేదం/షాద్ నగర్, జూన్ 12:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఒక తర్వాత తెలియజేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని , ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభు త్వం తగిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు..!

- ఖనిజాల అన్వేషణ, పరిశోధన, అధునాతన సాంకేతికత వినియోగం, ఉత్పత్తితో పాటు పర్యావరణహిత పద్ధతుల వినియోగంలో భువనేశ్వర్ లోని ఐఎంఎంటి కార్యాలయంలో కుదిరిన ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల సంతకాలు
- సింగరేణి కీలక ఖనిజ రంగ విస్తరణలో ఇది తొలి అడుగు - సీఎండీ ఎన్.బలరామ్






**అక్షర వేదం,గోదావరిఖని: జూన్12:** సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో భువనేశ్వర్ లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఒక ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలిమెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డి ఆర్ డి ఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మ భూషణ్ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్, సిఎస్ఐఆర్-ఐఎంఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇంకా ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం విశేషాలను సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి కూడా అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్పత్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సిఎస్ఐఆర్ దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని, ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కూడా ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ఫ్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, కనుక దీని కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఆస్ట్రేలియాతో కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించి అవగాహనకు వచ్చామని, దీనిలో కూడా ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ.. సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ - ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో ,ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బీడీ అండ్ ఎస్.పి వి.రామదాసు సంతకాలు చేశారు. సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్ పాల్గొన్నారు.

# కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాలకు : బీసీలకు నామమాత్రపు మంత్రి పదవులా?

- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, జూన్ 12 (అక్షర వేదం) :** కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేసి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేసి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామన్ని చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటించకుండా రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన మంత్రి పదవులు అగ్రవర్ణాలకు అప్పగించారన్నారు. రాష్ట్ర జనాభాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు మూడు మంత్రి పదవులు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందన్నారు. బీసీలకు ఇచ్చిన మూడు మంత్రి పదవులన్ని నామమాత్రంగానే ఉన్నాయన్నారు. కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాల చేతుల్లోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించకపోతే రాబోయే రోజుల్లో బీసీలు ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య సేవలు



**అక్షర వేదం/జైపూర్, జూన్ 12:** గురువారం రోజున మంచిర్యాల జిల్లా జైపూర్ మండలోని కుందారం గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ సహకారంతో గుండె సంబంధం ఈ సీ జీ, బి పి, మధుమేహ ,పరీక్షలు బ్లడ్ షుగర్, వెయిట్ బరువు , పటేల్ ఐ కేర్ మంథని అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సౌజన్యంతో ఉచిత కంటి కీ టార్చ్ లైట్ ఎగ్జామినేషన్, ఆటో రిఫ్రాక్టమీటర్, ఆర్కలైట్, అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది. అని చైర్మన్ తెలిపారు. నార్ల భాస్కర్ మాట్లాడుతూ మరియు వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఇందులో ఆసుపత్రి డా. శివ , నర్సింగ్ ఆఫీసర్స్ దియా, సియా, , వైద్య పరీక్షలు చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరారు. మెడికవర్ సూపర్ స్పెషాలిటీ, హాస్పిటల్ అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నయాని ఇన్సూరెన్స్ అన్ని డిపార్ట్మెంట్లో వైద్య సదుపాయాలు. శిబిరంలో మేనేజర్ కరుణాకర్, క్యాంపు కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

- పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి




**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 12:** సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కాని పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఐక్య రాజ్య సమితి తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుందని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని వారు అన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ , సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు , ఎం.డి. రఫీక్ , ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న సరోత్తం రెడ్డి , శ్రీనివాస్ , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బడిబాటను విజయవంతం చేద్దాం

- ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్

**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 12:** స్థానిక ప్రాథమిక పాఠశాల మాహాముత్తారం ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాముత్తరము గ్రామంలో గురువారము నూతన విద్యా సంవత్సరము ప్రారంభం సమయంలో వినూతన రీతిలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా వివో శైలజ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాష్ మరియు డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ వివో శైలజ తిరుపతి సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని పిల్లల భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మితమవుతుందని తెలుపడం జరిగింది.పిల్లలకు ఉచితంగా రెండు జతల బట్టలు పుస్తకాలు వర్క్ బుక్కులు నోట్ బుక్స్ అందించడం జరుగుతుంది. నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను పంపించి ప్రభుత్వ పాఠశాలల పటిష్టం చేయాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ప్రకాష్ తిరుపతి శైలజ తెలపడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంసింగ్ కవిత ,అపర్ణ అనిల్, శారద, దేవ్ సింగ్,రోజా శ్రీను విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# లింగ సమానత్వా ప్రోత్సాహ ప్రమాణాల మార్గదర్శకాలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 12:** లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు 50 వేల జరిమానా విధిస్తారని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 9440586982 , నంబరుకు లేదా 6303239891 నంబరుకు వాట్సఅప్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, గైనకాలజిస్టు డాక్టర్ కవిత, పీడియాట్రిషన్డాక్టర్ సురేందర్, డెమో శ్రీదేవి, సోషల్ వర్కు ర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులతో నూతన విద్య సంవత్సర ప్రారంభోత్సవం

**అక్షర వేదం/చిట్యాల, జూన్ 12 :** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నైన్ పాక యందు బడిబాటలో భాగంగా ఈరోజు నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన పండగ వాతావరణం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ మన నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి నిలబడ గలిగే సామర్థ్యమే విద్య అని విద్య యొక్క ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు బడి ఈడు పిల్లలు పాఠశాలలో విధిగా చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యత వహించాలని వారికి గుణాత్మకమైన విద్యను అందించి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ద్వారా విద్యా బోధన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగముతో జరుగుతున్నదని, ఉచితంగా ప్రతి విద్యార్థులకు ఉన్నత విద్యార్హతతో కూడిన సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తూ, ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనము అల్పాహారము అందజేస్తున్నామని, ఆటల వలన విద్యార్థి శరీర ధారుఢ్యం పెంపొందించి మానసికంగా ఉల్లాసవంతుడవుతాడని అట్టి విద్యను కూడా అందిస్తున్నామని, వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త సామల రమేష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు విద్యావంతులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూమి రైతుపై పగబట్టిన ఫారెస్ట్ ఆఫీసర్లు

**అక్షర వేదం/కోటపల్లి జూన్ 12:** చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో గత 50 సంవత్సరాలు నుండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న సుంకే నాగేష్ రైతు చేనులో ఫారెస్ట్ ఆఫీసర్లు ఈరోజు దున్నిన దుక్కిలో జెసిపి తోని ఫీటు లోతుతోని ఐదు పిట్ల పొడవుతోని మట్టి తీసిన వాటిని పరిశీలించిన మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ చెన్నూర్ బిజెపి పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి దుర్గం అశోక్,రాష్ట్ర బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ బత్తుల సమ్మన్న, ఎంతోమంది రైతులు ఉండంగా ఒక రైతు పైన పగబట్టి ఈ విధంగా చేయడం ఫారెస్ట్ అధికారులకు తగదు అని తెలియజేసినారు. అలాగే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రస్తుతం మంత్రివర్యులుగా ఉన్నారు కావున వారు ఈ సమస్యలు తొందరగా పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగినది. మంత్రి గ్రామ అనుచరుల ఒత్తిడి వల్ల నగేష్ మీద దౌర్జన్యంగా అధికారులు వచ్చి మానసిక శోభకు గురి చేస్తున్నారు మీ మంచి పేరు ఈ విధంగా చేస్తే చెడిపోతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు సుంక నగేష్ కోటపల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పెద్దింటి స్వప్న పున్నం చందు కోటపల్లి మండల ఉపాధ్యక్షులు పెద్దింటి లచ్చన్న కోటపల్లి మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు మంత్రి రామయ్య, కోటపల్లి మండల బిజెపి పార్టీ ఇన్చార్జి కాసెట్టి నాగేశ్వరరావు, అలాగే రైతులు గజ్జల శంకర్, చెన్నం రాజబాబు, జిమిడి రాజబాబు, సుంకే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిత ఉన్నతంగా తీర్చిదిద్దాలి



- కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్ లోకి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలి
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలి
- నాలుగు నెలల అద్దె బాకాయిలు విడుదల
- బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జూన్ 12 (అక్షర వేదం) : విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 2025–26 విద్యాసంవత్సరం బుధవారం నుంచి పునఃప్రారంభం కావడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. రాష్ట్రం, దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బీసీ సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసింది. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు నెలవారీ రిపోర్ట్ తెప్పించుకోవాలని, ప్రయత్న లోపాలు లేకుండా విద్యార్థులకు విద్య, వసతులు అందించాలన్నారు. ప్రభుత్వ పరంగా మౌలికసదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు విద్యార్థులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధింత ప్రిన్సిపాల్, వార్డెన్ ల దృష్టికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసకోవాలని ఆయన అన్నారు. సరైన సదుపాయాలు లేని పాఠశాలను గుర్తించి వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలి. కిచెన్,



వాటర్ ట్యాంక్ లు, మరుగుదొడ్డులు, బాత్ రూంలు, పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించాలి. వసతి సదుపాయాలు సమగ్రంగా అందేలా చూడాలి. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఇందుకు సంబంధించి విద్యార్థులందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యబోధనలో నాణ్యమైన ప్రమాణాలు పాటించాలి. ప్రతి విద్యార్థికి అన్ని సదుపాయాలు అందించి సంస్థ గర్వపడేలా వారి ఉన్నతి ఉండాలి. అన్ని విషయాలను కూలంకుషంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్దం చేయాలి. ప్రతినెలా ఎత్తు, బరువు నమోదు చేయాలి. అకడమిక్ వ్యవస్థను పటిష్టం చేయాలి. నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్దం చేయాలి.రాష్ట్ర స్థాయిలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో బీసీ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్ లో ఉండాలి. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ లో అకడమిక్ ప్రొఫైల్ తయారు చేయాలి. పదోతరగతి విద్యార్థి 8, 9 తరగతల్లో వారి సబ్జెక్ వారి మార్కులు పరిగణనలోకి తీసుకుని, ఏ సబ్జెక్ లోనైనా వెనుకబడి ఉంటే ఆ సబ్జెక్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మంచి ఫలితాలు సాధిచడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతినెలా ఆర్ సి వోలు, డిబిసిడివో లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీలు తిరుపతి, మద్దిలేటి, ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ సిఇవో అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడి ఇందిర తదితర ఉన్నతాధికారులు, ఆర్ సి వోలు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్లు పాల్గొన్నారు.



## విత్తన షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

అక్షర వేదం/మంథని:జూన్ 12: మంథని మండలంలో గురువారం రోజున టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో భాగంగా నకిలీ విత్తనాలని అరికట్టాలని ఏడిఏఇన్ అంజని మండల వ్యవసాయ అధికారి దాసరి నవ్య,ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో డీలర్ షాప్స్ లో ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు.ఈ తనిఖీల్లో అనాధికార విత్తనాలు,ఎరువులను అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని డీలర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రైతులకి కొనుగోలు చేసిన విత్తనాలకు షాప్ నిర్వాహకులు రసీదు ఇవ్వనిచో మాకు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో విడిగా సంచులలో విత్తనాలు విక్రయాలు జరిగితే వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తేవాలని సూచించడం సూచించడం జరిగింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేసింది : మంత్రి పొన్నం ప్రభాకర్



అక్షర వేదం/హైదరాబాద్: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, విమాన ప్రమాద ఘటన యావత్ ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు.విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు సంతాపాన్ని ప్రకటించారు.వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సమయంలో ఆ కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- అంగన్వాడి కేంద్రాల్లో పోషణ వాటిక మరియు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం

అక్షర వేదం/రాయికల్ జూన్ 12: రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గురువారం రోజున సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా సిడిపిఓ మమతా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక అనగా పెరటి తోట పెంచడం ద్వారా రోజు వారి అందించే ఆహారంలో పెస్టిసైడ్ వాడని పోషక విలువలతో కూడినటువంటి ఆకుకూరలు కూరగాయలు గర్భిణీలు బాలింతలు పిల్లలకు హెచ్ సి ఎం ఒక పూట సంపూర్ణ భోజనం గా అందించడం జరుగుతుందని, మరియు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు అందించే టి హెచ్ ఆర్ గుడ్లు మరియు బాలామృతంలో ఉన్నటువంటి పోషక విలువల గూర్చి తల్లులకు అవగాహన కల్పించడంతోపాటు పిల్లలకు రోజువారి వీటిని అందించడం ద్వారా వారి యొక్క పెరుగుదలలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని వివరించారు.. అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలకు స్నేహపూరితమైన వాతావరణంలో విద్యను అందిస్తూ



వారి యొక్క మానసిక ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని పిల్లలకు మంచి అలవాట్లు. సంభాషణ ఆట పాట కథ సుజనాత్మకత సంసిద్ధులతో కూడినటువంటి విద్యను అందించబడునని మరియు తల్లులందరు తప్పనిసరిగా తమ యొక్క ఇంటిలో టెర్రస్ గార్డెన్ లేదా పెరటి తోటలు లేదంటే ఉన్న స్థలంలో నీ చిన్నగా కుండీలలో వీలైన విధంగా అవసరమైన



ఆకుకూరలు కరివేపాకు బచ్చలి, పుదీనా గోంగూర కొత్తిమీర మెంతి లాంటివి పెంచుతూ వాటిని రోజువారి ఆహారంలో పిల్లలకు కుటుంబ సభ్యులకు అందించాలని తెలిపారు.. ప్రభుత్వం వారు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పాల్గొన్న తల్లులకు పిల్లలకు తెలుపునైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ, అంగన్వాడీ టీచర్స్ సువర్ణ, సహార, బుజ్జమ్మ ,సుజాత, అనురాధ, రమ్య, ఆయమ్మ భాగ్యలక్ష్మి మరియు గర్భిణీలు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు పిల్లల తల్లులు తదితరులు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెండా మోసినోళ్లు పదవులకు అర్హులు కాద..?

- దుద్దిళ్ల కుటుంబానికి పదవులు వస్తే సంబరాలా
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించదు
- 17నెలలైనా మార్కెట్ కమిటీ నియమించని మంత్రి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర వేదం/మంథని:జూన్ 12: మంథని నియోజకవర్గంలో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన నాయకులు పదవులకు అర్హులు కాద అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంతను నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలను అంకితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలుకుని ఈనాటి వరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని నాయకులు పార్టీ కోసం పని చేశారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలోని ఏ సామాజిక వర్గ నాయకుడికి సరైన పదవి ఇవ్వలేదన్నారు.గతంలో పీసీసీ సభ్యుడిగా శ్రీధర్‌బాబుతో పాటు,మాజీ ఎంపీపీ బొల్లంకొండ కిష్టయ్యను నియమించారని కానీ ఆయన ఇప్పటి వరకు ఈ సమాజానికి ఎవరో తెలియని దుస్థితి ఇక్కడ నెలకొందన్నారు.పీసీసీ మెంబర్ అయినా ఆయన ఫోటో ఏనాడు పెట్టలేదని సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. కానీ దుద్దిళ్ల కుటుంబంలో ఎవరికి పదవులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఆనాడు శ్రీపాదరావు నుంచి మొదలు ఈనాడు దుద్దిళ్ల శ్రీనుబాబు వరకు అదే దోరణిలో పార్టీ నాయకులు ఉన్నారని అన్నారు.దుద్దిళ్ల శ్రీను బాబు ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిండా, కనీసం ధర్నాలు,రాస్తారోకోలో పాల్గొన్నడా అని ప్రశ్నించారు. ఎలాంటి ప్రజా సేవ చేయని దుద్దిళ్ల శ్రీను బాబుకు పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తించలేదన్నారు.ఒక మేధావి చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీలో 80ఏండ్ల వ్యక్తి నుంచి 20ఏండ్ల వ్యక్తి వరకు చూస్తే అర్థం అవుతుందన్నారు. బానిసలుగా ఉండే వాళ్లకు అవమానం,గౌరవం అంటే తెలియదని అవి ఎక్కడ దొరుకుతాయనే దుస్థితి ఈ నియోజకవర్గంలో ఉందన్నారు. గత




ఎన్నికల సమయంలో వాళ్లకు పదవులు అవసరం ఉండి బొడ్డు మల్లయ్య అనే నాయకుడికి రాష్ట్ర కమిటిలో ఓ పదవి ఇచ్చారని మళ్లీ అధికారంలోకి వచ్చాక కనీసం ఆయన ఊసే ఎత్తలేదన్నారు.17నెలల తర్వాత అంగులోతు సుగుణను గుర్తించి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారని ఆయన అన్నారు. ఈ పదవులు కేవలం జెండాలు మోయడం దుద్దిళ్ల కుటుంబానికి సేవ చేయడం తప్ప మరోదానికి ఉపయోగం ఉండదన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా ఇంకా మంథని నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదని పక్కనే ఉన్న పెద్దపల్లి, రామగుండం,భూపాలపల్లి లాంటి నియోజకవర్గాల్లో మార్కెట్ కమిటీలు,దేవస్థాన కమిటీలు నియామకం అయ్యాయని కానీ మంథనిలో మాత్రం మార్కెట్ కమిటిని మంథని ఎమ్మెల్యే ఏర్పాటు చేయలేదని విమర్శించారు.ఆనాడు తాము పదవిలో ఉంటే తమ వెంట ఉండే వాళ్లంతా పదవుల్లో ఉండాలనే కోరుకున్నామని,ప్రతి ఒక్కరికి అందిన అవకాశాలు కల్పించామన్నారు.ముత్తారం మండలంలో ఒక్క ఎంపీటీసీ గెలిస్తే అక్కడ ఎంపీపీని చేశామన్నారు.అలాగే రామగిరి,కమాన్‌పూర్‌లో సైతం తమ పార్టీ వారికే అవకాశాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు.ఎక్కడ ఎవరిని అవమానించలేదని అందలం ఎక్కించామని ఆయన తెలిపారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ తమ జీవితాలను అర్పించే వాళ్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి అర్హులు ఎంతో మంది ఉన్నారని మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లయ్య,మహాదేవ్‌పూర్‌లో వామన్‌రావు,రామగిరికి చెందిన వనం రాంచందర్‌రావు, కమాన్‌పూర్‌లో కోలేటి నాగభూషణం,కోలేటి మారుతి, కాటారంలో నవీన్‌రావు, దామోరకుంట నుంచి శంకర్‌గౌడ్ మహదేవ్‌పూర్ లోకాంగ్రెస్ పార్టీకి తన జీవితన్నే అంకితం చేసిన కోట రాజబాపు,మంథనిలో అజీంఖాన్,నూకల బానయ్య,వల్లెంకుంటలో కొండ రాజమ్మలాంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారని ఆయన వివరించారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుర్తింపు ఇవ్వరని,పదవుల్లో మాత్రం దుద్దిళ్ల కుటుంబసభ్యులే ఉండాలన్నదే ఇక్కడ జరుగుతుందన్నారు.పార్టీ శ్రేణులు మాత్రం జెండాలు మోయడం,ఆ కుటుంబానికి సేవ చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీలతో పాటు అగ్రవర్ణాల నాయకులు సైతం ఆలోచన చేయాలని,అభివృద్దిలో సేవలో ఎక్కడ ఉన్నామని ఆలోచించాలన్నారు..